POLITICAL NEWS9 (PN9TV)

NVR tv
ప్రతి మాట జనం కోసం
NAMA BORADCASTING PVT. LTD.

APTEL/ RNI /2025/65981

# పొలిటికల్ పవర్

సమగ్ర జాతీయ తెలుగు దిన పత్రిక

Cell : 7780443591, www.politicalpower.in,
e-mail : politicalpower2021@gmail.com

Voice of A.P. & Telangana
BHARAT TELUGU TV

సంపుటి : 4 సంచిక : 214 | శనివారం, 7-06-2025 | ఎడిటర్ : నామ వినోద్ | పేజీలు : 12 వెల : 2-00

## జీ-7 సదస్సుకు రావాలని మోదీకి కెనడా ప్రధాని ఆహ్వానం



**న్యూఢిల్లీ, జూన్ 6, పొలిటికల్ పవర్ న్యూస్:** జీ-7 దేశాల శిఖరాగ్ర సదస్సుకు భారత్‌కు ఆహ్వానం అందింది. కెనడా కొత్త ప్రధాని మార్క్ కెర్నీ ప్రధాని మోదీకి ఫోన్ చేసి సదస్సుకు హాజరుకావాలని ఆహ్వానించారు. కెనడాలో జరిగే జీ-7 సదస్సుకు హాజరవుతున్నానని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా తెలిపారు. కొత్తగా ఎన్నికైన సందర్భంగా కెర్నీకి శుభాకాంక్షలు తెలిపారు. కెర్నీతో సమావేశమయ్యేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నానంటూ మోదీ పోస్ట్‌లో రాశారు. తనను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు చెప్పారు. ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, అమెరికా, యూకే, జపాన్, కెనడా దేశాలు జీ-7గా ఏర్పడ్డాయి. ఈ నెల 15 నుంచి 17 వరకు కెనడాలోని ఆల్బెర్టాలో జీ-7 సదస్సు జరగనుంది.


# దొంగల్లా దోచుకొని దయ్యాల్లా వికటాట్టహాసం

- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో నష్టపోయింది..
- పదేళ్లలో పాలమూరులో ఒక్క ఎకరాకూ నీరివ్వలేదు: భట్టి



**మహబూబ్‌నగర్, జూన్ 6, పొలిటికల్ పవర్ న్యూస్:** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో నష్టపోయిందని, ఇప్పుడిప్పుడే గాడినపడుతోందని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన గత పాలకులు ఏడాది తిరగకముందే అన్యాయం జరిగిపోయిందన్నట్లుగా మాట్లాడుతున్నారన్నారు. 'అన్యాయం జరిగింది? ప్రజలకా? మీకా.. మీ కుటుంబానికా?' అని కేసీఆర్‌ను ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ మొసలి కన్నీరు కార్చుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లలో ప్రజలకు ఏమీ చేయకపోగా రాష్ట్రాన్ని దొంగల్లా దోచుకొని దయ్యాల్లా వికటాట్టహాసం చేస్తున్నారని ఆరోపించారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండల కేంద్రంలో దేవరకద్ర నియోజకవర్గానికి సంబంధించి 12 సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం బహిరంగసభలో భట్టి మాట్లాడారు. పదేళ్లలో పాలమూరులో ఒక్క ఎకరాకూ నీరివ్వలేదన్నారు. ప్రజలకు కాంగ్రెస్ హయాంలో మంచి జరుగుతుంటే చూసి సంతోషించాలన్నారు. దోపిడీకి పాల్పడకుండా రాష్ట్ర సంపదను ప్రజలకే పంచుతున్నామని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో గతంలో గిరిజనులు, ఆదివాసులకు 6.70 లక్షల ఎకరాలను పంచితే పదేళ్ల పాలనలో ఆ భూముల సాగుకు కరెంట్ ఇవ్వలేదని, రైతులే బోర్లు వేసుకొని పంటలు పండించినా వాటిని అమ్ముకునే పరిస్థితిలేకుండా బుల్డోజర్లతో తొక్కించారన్నారు. మహిళలను చెట్టుకు కట్టేసి కొట్టారని గుర్తు చేశారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇందిరా సౌర గిరి జల వికాసంతో ఆ 6.70 లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చేందుకు రూ.12,500 కోట్లతో సోలార్ పవర్ పంపు సెట్లు ఏర్పాటు చేయించి ఉద్యానవ న పంటలు వేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక దుర్భర పరిస్థితులున్నా గత ప్రభుత్వం అమలుచేసిన పథకాలను తొలగించకుండా కొనసాగిస్తూనే ప్రజా ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, ఇందిరా సౌర గిరి జల వికాసంతోపాటు రూ.20 వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ నాయకత్వంలో అభివృద్ధిలో తెలంగాణ దేశంలోని రాష్ట్రాలతోకాకుండా ప్రపంచంతో పోటీపడాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.


## 114 రోజువారీ విమానాలు 3 నెలలపాటు రద్దు




**న్యూఢిల్లీ:** ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ శుక్రవారం నాడు కీలక ప్రకటన చేసింది. 114 రోజువారీ విమానాలను మూడు నెలలపాటు రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. జూన్ 15వ తేదీ నుంచి దీనిని అమలు చేయనున్నట్టు తెలిపింది. సెప్టెంబర్ 15 వరకూ ఇది అమల్లో ఉంటుంది. విమానాశ్రయంలోని కీలక రన్‌వేలలో ఒక రన్‌వేపై అప్‌గ్రేడేషన్ పనులు చేపడుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొంది. దీంతో రోజువారీ నడుస్తున్న మొత్తం విమాన సర్వీసుల్లో 7.5 శాతం విమాన సర్వీసులు తగ్గనున్నాయి.ప్రయాణికులకు పెద్దగా అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తగా ప్లాన్ చేసి కొన్ని విమాన సర్వీసులను మాత్రమే తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు డీఐఏఎల్ సీఈవో కుమార్ జైపురియార్ తెలిపారు. ప్రతిరోజూ 1,450 విమాన సర్వీసులు నడుస్తున్నాయని, వీటిలో 114 ఆపరేషన్లను రద్దు చేస్తున్నామని, మరో 86 విమానాలను రద్దీ లేని గంటల్లో రీషెడ్యూల్ చేస్తామని చెప్పారు. ప్రయాణికులకు అసౌకర్యం కలుగకుండా ముందుగానే సమాచారం ఇస్తామన్నారు. ఐజీఐఏలో ప్రస్తుతం నాలుగు రన్‌వేలు నడుస్తున్నాయి. వీటిలో ఆర్‌డబ్ల్యూ 09/27, ఆర్‌డబ్ల్యూ **11R/29L**, ఆర్‌డబ్ల్యూ **11L/29R**, ఆర్‌డబ్ల్యూ 10/28 ఉన్నాయి. ఆర్‌డబ్ల్యూ 10/28 రన్‌వేపై తొలుత అప్‌గ్రేడేషన్ పనులు ఏప్రిల్ 8న ప్రారంభించినప్పటికీ అనుకోని వాతావరణ పరిస్థితులతో వాటికి అంతరాయం కలిగింది. దీంతో రన్‌వే ఆపరేషన్లు తిరిగి ప్రారంభమయ్యాయి. తాజాగా మరోసారి రన్ వే పనులు చేపట్టేందుకు నిర్ణయించారు. ఈ మేరకు ఆర్‌డబ్ల్యూ 10/28 సేవలకు కొన్ని రోజులు అంతరాయం కలిగినప్పటికీ సెప్టెంబర్ 15 కల్లా తిరిగి అందుబాటులోకి వస్తాయి.

## చేప ప్రసాదం పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

**8, 9 తేదీల్లో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు ఆర్టీసీ 140 ప్రత్యేక బస్సులు**



**హైదరాబాద్, పొలిటికల్ పవర్ న్యూస్:** నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఈనెల 8, 9 తేదీల్లో జరిగే చేప ప్రసాదం పంపిణీకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తెలిపారు. చేప ప్రసాదం నిర్వాహకుడు బత్తిని గౌరీశంకర్ గౌడ్‌తో కలిసి ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. రోగులు, వారి సహాయకుల కోసం భోజనం, వసతి, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. చేప ప్రసాదం కోసం వచ్చే వారి కోసం ఆర్టీసీ 140 ప్రత్యేక బస్సులు నడుపుతుందని గ్రేటర్ హైదరాబాద్ రీజియన్ ఈడీ రాజశేఖర్ తెలిపారు. రైల్వేస్టేషన్లు, ముఖ్యమైన బస్టాండ్లతో పాటు శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు బస్సులు ఏర్పాటు చేశామన్నారు.

# అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నట్లు ఉన్నది ఖమ్మం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ శానిటేషన్ విభాగం నందు







## - యాజమాన్యం వైఖరి




**పొలిటికల్ పవర్ పిఎన్9 టీవీ ఖమ్మం జిల్లా బ్యూరో ఎన్ రమేష్ బాబు**

నిన్నటి రోజు నుండి శానిటేషన్ విభాగమందు పనిచేస్తున్న పేషంట్ కేర్ , సెక్యూరిటీ గార్డ్స్ , గార్డెన్ వర్కర్స్ , శానిటేషన్ ఆయమ్మలు అందరూ కలిసి 259 మంది సమ్మెలో రెండో రోజు పాల్గొనడం జరిగింది. గత రెండు సంవత్సరాల నుండి గవర్నమెంట్ హాస్పటల్ సూపర్డెంట్ ఆర్.ఎం.ఓ లు , కనీసం శానిటేషన్ కాంటాక్ట్ విభాగం మీద చీమకుట్టినట్టు కూడా లేకుండా తమ వైఖరితో తమ విధులు తమరు చేసుకుని వెళ్ళిపోతున్నారు. రోజు సుమారుగా రెండు వేల మందికి **OP** నడుస్తున్న...... ప్రభుత్వ ఆస్పటల్ నందు అనేక ప్రాంతాల మారుమూల నుండి వస్తున్న ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్న పట్టించుకోకుండా వచ్చి ఏసి గదులకే నిమిత్తమై వారికి కేటాయించిన గవర్నమెంట్ హాస్పటల్ డైట్ నుండి భోజనాలు అల్పాహారాలు కాఫీలు తాగుకుంటూ సమయం గడుపుకుంటూ వెళుతున్నారు తప్ప పరిష్కారం మార్గంగా ఏమాత్రం ప్రయత్నం చేయటం లేదు అని కాంటాక్ట్ కార్మికుల ఆవేదన. ఖమ్మం జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం నుండి ముగ్గురు మంత్రులు ఉన్న అతిపెద్ద ప్రభుత్వ ఆస్పటల్ లోనే ఇటువంటి దుస్థితి ఉన్నందువలన ప్రజలు స్థానిక కార్మికులు కార్మిక కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత నెల మే 6 7 తారీకుల్లో ధర్నాలో ఉన్నప్పుడు ఆరోగ్యశాఖ మంత్రివర్యులు

దామోదర్ రాజనర్సింహ . ఆర్థిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మాత్యులు

తుమ్మల నాగేశ్వరరావు జిల్లాలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు జిల్లా ఉన్నంత అధికారులు అయినటువంటి ఖమ్మం జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ అందరూ వచ్చి అప్పుడు మే నెల లో సమ్మెలో ఉన్నప్పుడు మే 16 వ తారీఖున మీ అందరి జీతాలు వేపిస్తాము అని హామీ ఇచ్చి సమ్మెను విరమింప చేశారు. కానీ ఈరోజు జూన్ ఆరో తారీకు వచ్చిన కనీసం మా యొక్క జీతాలు గురించి పట్టించుకున్న విధానము లేదు అని కార్మికులు కార్మికుల కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతోమంది ఒంటరి మహిళలు ఈ యొక్క పనిని నమ్ముకొని బతుకులు వెళ్లదీసుకుంటూ ఉంటున్నారు. గత మూడు నెలల నుండి కనీసం వేతనాలు ఇప్పించకుండా ఇంకా డ్యూటీలు చేయాలి లేనియెడల మీ అందరిని విధులనుండి తొలగించి కొత్త వారిని తీసుకుంటాము అని కార్మికుల పైన జూలం చేస్తున్నారు తప్ప కార్మికుల సమస్యను పరిష్కారం దిశగా ఏ మాత్రం ప్రయత్నాలు చేయటం లేదు. అధికారం చేతిలో ఉన్నందువలన శానిటేషన్ విభాగం కార్మికులు జీతాలు గురించి విధులు ఆగి నిరసన తెలిపిన మరుక్షణమే మున్సిపాలిటీ కార్పొరేషన్ కార్మికుల్ని ఆస్పత్రికి పిలిపించి వారి చేత పనులు చేయించుకుంటున్నారు తప్ప ఎప్పటినుండో 20 , 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్నటువంటి కార్మికుల సమస్య గురించి మాత్రం ఆలోచన చేయడం లేదు అని కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సారి జరగబోయే ఈ సమ్మె తాడో పేడో తెలుసుకోవాలని కార్మికులు కఠినముగా కూర్చున్న యాజమాన్యం మాత్రం కనీసం కార్మికుల దగ్గరికి వచ్చి పరిష్కారం దిశగా మాట్లాడటం లాంటి కార్యక్రమాలు కూడా చేయడం లేదు. అందుకనే కార్మికులు అందరూ ఈ నెల 09-06-2025 సోమవారం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు పనిచేస్తున్న శానిటేషన్ కాంటాక్ట్ విభాగంలో....... పేషెంట్ కేర్ , సెక్యూరిటీ గార్డ్స్ , గార్డెన్ వర్కర్స్ , శానిటేషన్ ఆయమ్మలు , అందరూ కలిసి హైదరాబాద్ **DME** ఆఫీస్ వద్ద ఆందోళనకు సిద్ధమవుతున్నారు అని నేడు సమ్మె మద్దతుగా వచ్చినటువంటి సిఐటియు నాయకులు విక్రమ్ , విష్ణువర్ధన్ రెడ్డి , కట్టకూరి ఉపేందర్ , **TUCI** నాయకులు రామయ్య గారు , శ్రీను గారు , అంబేద్కర్ , జగదీష్ , వెంకట్ రమణ , రావులమ్మ , ఎన్ సత్యవతి , హరీష్ , రేణుక , భవాని , సరళ , వసంత , జ్యోతి , సుభద్ర , అనీల్ , మహేష్ , అజారుద్దీన్ , స్నేహిత్ , శ్యాము , మహేష్ , ఉపేందర్ , షబ్బీర్ తదితర కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కొసమెరుపు ఏంటంటే ఈ కాంట్రాక్టని గత పది సంవత్సరాలుగా ఆంధ్రకు చెందిన వ్యక్తులు నిర్వహిస్తున్నారు. ఆంధ్రా వాళ్ళు ఉత్తరో బాబు అని ఆంధ్ర నుంచి విడిపోయిన తెలంగాణలో ఇప్పటికి కూడా ఆంధ్రావాళ్లు గవర్నమెంట్ కాంట్రాక్టులన్నీ చేస్తున్నారు దీని కారణం పాలకుల ప్రజల లేక వీళ్ళ వెనకున్నది ఎవరు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న మరియు ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఏజెన్సీలు నిర్వహిస్తున్న సంస్థలు ఇష్టానుసారంగా లక్షల రూపాయలు వసూలు చేస్తూ వారికి అమాయకులకు ఈ ఉద్యోగాలను కట్టబెడుతూ ఈ ఉద్యోగాలు చేస్తున్న వ్యక్తులకు సరైన టైంలో జీతాలు రాక కొంతమంది ఆత్మహత్యలు చేసుకున్న ఉదాంతాలు గతంలో జరిగినై ఇదంతా జరుగుతుంటే చోద్యం లాగా చూస్తున్నాం ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తున్నామని చెబుతూ జబ్బలు చర్చుకుంటున్న ప్రభుత్వాలు



# ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

**- ఈ.శివకుమార్ యాదవ్ ఎస్సై పెద్దమండడి**

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** నేడు బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పెద్దమండడి సభ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఈ.శివ కుమార్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... బక్రీద్ పండుగను జిల్లా ప్రజలు మతసామరస్యాన్ని కాపాడుతూ, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్సై ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపి, త్యాగానికి ప్రతికగా ముస్లిం సోదరులు జరుపుకునే బక్రీద్ పర్వదినం కోసం పోలీస్ అధికారులు అన్ని భద్రత ఏర్పాట్లు చేశామని, బక్రీద్ పండుగ రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

పెద్దమండడి పరిధి లో ఉన్న ఈద్గాల దగ్గర ప్రార్థన మందిరాల వద్ద ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా పండగ రోజు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలకు ఏలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్స్ ఏర్పాటు చేసి, అవసరం ఉన్న చోట పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలంతా మతసామరస్యాన్ని కాపాడుకుంటూ



సామరస్యంగా, శాంతియుతంగా పరస్పరం ఇతర మతాలను గౌరవించుకుంటూ తమ పండగలను సంతోషంగా జరుపుకోవాలని ఎస్సై కోరారు. ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మకూడదని తెలియజేశారు. సోషల్ మీడియాలో పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా వివాదాస్పదంగా పోస్టులు చేస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా ప్రజలు అత్యవసర సమయంలో 24/7 పోలీస్ కంట్రోల్ రూమ్ డయల్ 100 లేదా, సంబంధిత పోలీస్ స్టేషన్లకు సంప్రదించాలని పెద్దమండడి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఈ.శివకుమార్ యాదవ్ కోరారు.

# అడ్డాకుల మండల ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

**- ఖాజ మైనోద్దీన్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**

**- 2025 బక్రీద్ శుభాకాంక్షలు.**

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** నేడు బక్రీద్ పండుగ సందర్భంగా, అడ్డాకుల మండల ప్రజలకు, జిల్లా, రాష్ట్ర, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అడ్డాకుల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాజా మైనోద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదర, సోదరీమణులు ఆనందంగా కుటుంబ సభ్యులతో బక్రీద్ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఈద్ ముస్లిం కుటుంబాలని దగ్గర చేసి, వారి హృదయాలను ఆనందం, మరియు కృతజ్ఞతతో నింపాలి అని సంతోషం వ్యక్తం చేశారు. బక్రీద్ ముబారక్ మీ త్యాగాలు మిమ్మల్ని అల్లా హు కు దగ్గర చేస్తాయి. ఈద్–ఉల్–ఆదా అనేది కుటుంబంలో ప్రేమ బంధాన్ని బలోపితం చేయడానికి, మరియు చిన్న పిల్లలతో అందమైన జ్ఞాపకాలను సృష్టించడానికి ఒక సమయం. ఈద్ యొక్క ఆశీర్వాదాలు మీ ఇంటికి, శాంతికి మరియు, ఆనందాన్ని తెచ్చి, నవ్వు మరియు ప్రేమతో నింపుతాయి. ఈద్ సందర్భంగా వారి ఇల్లు ప్రేమ వెచ్చదనం, మరియు కుటుంబం ఆనందంతో ఆశీర్వాదించబడలి అని ఒక ప్రకటనలో తెలిపారు. ఈద్ శుభాకాంక్షలు. మీరు మీ కుటుంబ సభ్యులు కలిసి బక్రీద్ జరుపుకునేటప్పుడు బక్రీద్ స్ఫూర్తి.. మీ ఇంటిని ప్రేమ, శాంతి మరియు పిల్లల నవ్వుతూ నింపుతుంది. ఇలాంటి పండుగలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ...బక్రీద్ ముబారక్ అని అడ్డాకుల మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ



సీనియర్ నాయకులు ఖాజా మైనోద్దీన్ అన్నారు.

# ఘనంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుక



**- ప్రభుత్వ ఆసుపత్రిలో పాలు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ**

**ఘట్కేసర్ : 06 జూన్ (పొలిటికల్ పవర్ న్యూస్) ఉపేందర్ కూరెళ్ళ :** బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన నివాసంలో ఉదయం నుండి సాయంత్రం వరకు వెల్లువలా తరలివచ్చిన అభిమానులు,కార్యకర్తలు శుభాకాంక్షల వెల్లవతో కోలాహలంగా సాగింది. నియోజకవర్గంలోని పలువురు మున్సిపాలిటీల అధ్యక్షులు సీనియర్ నేతలు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వైఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో



ఘట్కేసర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పాలు, పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గ పరిధిలో ఒక విలక్షణమైన నేతగా సుదర్శన్ రెడ్డి అని వైయస్సార్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని పలువురు నేతలు కొనియాడారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు అని అన్నారు.

# "సి" యూత్ ఆధ్వర్యంలో

# యూత్ కార్నివాల్ స్పోర్ట్స్ మీట్

**- యూత్ కార్నివాల్ ప్రిపరేషన్ మీటింగ్స్ అండ్ ఎంటర్టైన్మెంట్ ప్రోగ్రామ్స్**

**- 8 నుండి నాలుగు ఆదివారాలు.. 4 కార్యక్రమాలు ఉంటాయి..!**

**- "సీ" మేనేజ్మెంట్ నేతలు తదితరులు హాజరవుతారు**




**హైదరాబాద్: 06 జూన్ (పొలిటికల్ పవర్ న్యూస్) ఉపేందర్ కూరెళ్ళ :** సనాతన ఎంటర్ప్రైనేర్స్ అసోసియేషన్ (సీ) యూత్ ఆధ్వర్యంలో 4 వారాలు అంటే 8 ఆదివారం నుండి మరో మూడు ఆదివారాలు "సి" యూత్ ఆధ్వర్యంలో యూత్ కార్నివాల్ స్పోర్ట్స్ మీట్, ప్రిపరేషన్ మీటింగ్స్ ఎంటర్టైన్మెంట్ గేమ్స్ ప్రోగ్రామ్స్ ఉంటాయని సి యూత్ మేనేజ్మెంట్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మేరకు గౌతం మాట్లాడుతూ.. సి యూత్ ఆధ్వర్యంలో యూత్ కార్నివల్ ప్రిపరేషన్ మీటింగ్స్, స్పోర్ట్స్ ఎంటర్టైన్ ప్రోగ్రామ్స్ తదితరులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల బ్రాహ్మణ ప్రతినిధులు వారి కుటుంబ సభ్యులు ఈ ఈవెంట్స్ లో పాల్గొంటారని తెలియజేశారు. పై ఈవెంట్స్ లో పాల్గొని వారు ముందుగా మాకు వారి పేర్లు లిస్టు అందజేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. 8 జూన్ ఆదివారం ఉదయం క్రికెట్ టోర్నమెంట్ ఉంటుందని, 15 జూన్ ఉదయం నుండి చెస్, క్యారమ్స్ ప్రోగ్రామ్స్ ఉంటాయని, 22 జూన్ ఆదివారం బ్యాట్మెంటన్, కబడ్డీ సంబంధిత క్రీడా పోటీలు ఉంటాయని, 29 జూన్ బ్రెయిన్ స్టామింగ్ సీజన్స్ తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సీ ఉపాధ్యక్షులు తేజ కర్మరు, సెక్రెటరీ గౌతమ్ వెలివేటి గౌతమ్, యూత్ కార్నివాల్ కన్వీనర్ రిషి, జ్ఞాన ప్రసన్న (ఆంధ్రప్రదేశ్) కోఆర్డినేటర్ శరన్ కషప్,మెంబర్స్ పవన్, శశి, శశాంక్,చంద్ర కలిమత, జశ్వంత్,శ్రీ వాస్తవ, బాలసుబ్రమణ్యం తదితరులు హాజరవుతారని పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలు అనారోగ్యంతో మరియు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని పరామర్శించిన మాజీ మంత్రి

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** వనపర్తి మండలం, రాజపెట గ్రామానికి చెందిన బీ అర్ యస్ పార్టీ కార్యకర్త తెలుగు పెంటయ్య అనారోగ్యం ఉండడం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకొని మనో ధైర్యం కల్పించారు. మరియు అదే గ్రామానికి చెందిన మాజీ గ్రామ అధ్యక్షులు బక్క బాలరాజు కుమారుడు గత కొద్ది రోజుల క్రితం ఆక్సిడెంట్ కావడంతో వారి నివాసానికి వెళ్లి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోగ్యం గురించి అడిగి మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమములో బీ అర్ యస్ పార్టీ అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షుడు కె. మాణిక్యం, సింగిల్ విండో అధ్యక్షులు రఘు వర్ధన్ రెడ్డి, నాయకులు సుదర్శన్ రెడ్డి, మాజీసర్పంచులు జ్యోతి మాధవ రెడ్డి, నారాయణ, డేగ మహేశ్వర్ రెడ్డి, సంపత్ కుమార్ రెడ్డి, చిట్యాల రాము, అశోక్ తదితరులు పాల్గొన్నారు.





# బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి: వాంకిడి ఏంఈఓ




**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాదే శ్రీనివాస్.జూన్,07:** బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని వాంకిడి మండల విద్యాధికారి శివ చరణ్ కుమార్ అన్నారు.. బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వాంకిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి గ్రామపంచాయతీ వాంకిడి వరకు ఏంఈఓ,ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,ఎంపీఓ ఖాజా అజీజొద్దీన్, ఐకెపి ఎపిఎం మహేష్ కుమార్ ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ప్రతి రోజా బడిబాట కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం నిర్వహించి. పాఠశాలలో నమోదు పెంచాలని ఎంపీడీఓ అన్నారు.

# భక్తికి, త్యాగానికి, సహనానికి ప్రతీక 'బక్రీద్'

**- ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదరసోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు**

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్: 06 జూన్ (పొలిటికల్ పవర్ న్యూస్) ఉపేందర్ కూరెళ్ళ :** భక్తికి, త్యాగానికి, సహనానికి బక్రీద్ పండుగ ప్రతీక అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదర సోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని సూచించారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని అన్నారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండటమే బక్రీద్ ఇచ్చే సందేశమన్నారు. అల్లా ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# గవర్నర్, సీఎం బక్రీద్ శుభాకాంక్షలు



**హైదరాబాద్, జూన్ 6, పొలిటికల్ పవర్ న్యూస్:** బక్రీద్ పండుగ సందర్భంగా ప్రజలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వేర్వేరు ప్రకటనల్లో శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ త్యాగానికి ప్రతీక అని, భాగస్వామ్యం, దానధర్మం, గౌరవం, అవసరమైన వారికి సాయం చేయడం ఈ పండుగ ఉద్దేశాలని గవర్నర్ పేర్కొన్నారు. దైవభక్తి, త్యాగ నిరతికి బక్రీద్ అద్దం పడుతుందని.. దాతృత్వాన్ని మించి మరొకటి లేదనే స్ఫూర్తిని ఈ పండుగ చాటిచెబుతోందని సీఎం పేర్కొన్నారు. ఇటు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

# అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు, నేరాల నియంత్రణకు జిల్లా పోలీసులు కృషి చేయాలి

- కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ ఐ.పి.ఎస్
- శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై, పోలీస్ విధులకు ఆటంకం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశం
- జిల్లా పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,07:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని జిల్లా నూతన ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన పాటిల్ కాంతిలాల్ సుభాష్ ఐపీఎస్ తెలియజేసారు. జిల్లా పోలీస్ కార్యాలయం లో శుక్రవారం రోజున పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ....



జిల్లాలో శాంతి పరిరక్షణ లో భాగంగా తీసుకోవలసిన చర్యల గురించి, నేరాల నియంత్రణ గురించి, వాటి కట్టడి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు డయల్ 100 ద్వారా వచ్చినటువంటి ఫోన్ కాల్స్ కి వేగంగా స్పందించి నేరాన్ని నియంత్రించాలని అన్నారు.సైబర్ నేరాలకు కట్టడికి తీసుకోవాల్సిన చర్యల గురించి, జిల్లాలో నిషేధిత మత్తు పదార్థాల నియంత్రణకు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. మావోయిస్టు నియంత్రణ కోసం జిల్లాలో ఎప్పటికప్పుడు స్పెషల్ పార్టీ ద్వారా ఏరియా డామినేషన్ మరియు కూంబింగ్ నిర్వహించాలని తెలియజేశారు. సామాన్యుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ ఉండాలని, శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై,పోలీస్ విధులకు ఆటంకం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రేపటి బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు



జరగకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సరిపడా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎఎస్పీ చిత్తరంజన్,కాగజ్ నగర్ డీఎస్పీ రామానుజం, స్పెషల్ బ్రాంచ్ & టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, జిల్లాలోని సీఐ లు, ఆర్.ఐ లు,ఎస్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, ఇతర పోలీస్ అధికారులు, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలు ముద్దు ప్రైవేట్ పాఠశాలలు వద్దు

**- పలుస శంకర్ గౌడ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు**

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాపర్ల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నెహ్రూ మియాపూర్ గ్రామంలో గ్రామసభ సమావేశము నిర్వహించడం జరిగింది. ఈ బడిబాట కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్ మరియు ప్రాథమిక పాఠశాల మియాపూర్ ప్రధానోపాధ్యాయుడు నెహ్రూ, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ ప్రజలు కలసి ప్రారంభించడం జరిగింది. బడి ఈడు గల పిల్లలందరూ తప్పనిసరిగా ప్రభుత్వ బడిలోనే చదవాలని ప్రభుత్వ బడులలో ఉచిత విద్య, నాణ్యమైన విద్య, ఉచిత దుస్తులు రెండు జతలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు, వారంలో మూడుసార్లు గుడ్డుతో సన్న



బియ్యంతో ఉచిత మధ్యాహ్నం భోజన పథకం, ప్యానెల్ డిజిటల్ క్లాసులు, ఉన్నత విద్యార్హతలు మరియు అనుభవం గల ఉపాధ్యాయులచే బోధన, విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రతినెల సమీక్ష సమావేశాలు, విద్యార్థులకు సైన్స్ ల్యాబ్ గ్రంథాలయ సౌకర్యం, మొదలగు మౌలిక వసతులను కల్పించడం జరుగుతున్నందున ప్రభుత్వ పాఠశాలలోనే




పిల్లలను చేర్పించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మొహినోద్దీన్, వెంకటేశ్వర్లు, బాలమ్మ, ఈశ్వర్ రెడ్డి, శ్రీధర్, ఇందిరమ్మ, రమేష్, ఆంజనేయులు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు స్వరాజ్యం బాబురెడ్డి మరియు గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**- జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హై స్కూల్ కొత్తకోట ప్రధానోపాధ్యాయులు నిర్మల దేవి,**

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య ను అందిస్తామని కొత్తకోట జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నిర్మల దేవి అన్నారు. శుక్రవారం అన్నీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపు లక్ష్యంగా జూన్ 6 తారీఖు నుండి 19 తారీఖు వరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కరపత్రం విడుదల కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యయులు మాట్లాడుతూ... ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నామని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కొత్తకోట గర్ల్స్ హై స్కూల్ ప్రజలను ప్రధానోపాధ్యాయులు కోరారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని, విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతో ఉపయోగ పడుతుందని సూచించారు. ఉచితంగా పాఠ్య పుస్తకాలు, దుస్తులతోపాటు మధ్యాహ్న భోజన వసతులను కల్పిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల




గురించి ప్రజలకు తెలియజెప్పి అధిక సంఖ్యలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేరేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ పల్లే పాగు ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరపు బీచుపల్లి, టౌన్ అధ్యక్షులు పోతుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, పాలక మండలి కురుమూర్తి స్వామి దేవస్థానం డైరెక్టర్ భాథం వెంకటేష్, మాజీ సర్పంచ్ చర్లపల్లి శేఖర్ రెడ్డి, జేసిబి రాములు, ముజీబ్, ఫిషరిష్ మ్యాన్ సంద వెంకటేష్,పసుపుల రమేష్, ఎంఈవో కృష్ణయ్య, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడిని నియంత్రించాలి

**- పిడిఎస్.యు, డివైఎఫ్ఐ, ఏఐవైఎఫ్ విద్యార్థి యువజన సంఘాలు**

**పొలిటికల్ పవర్ న్యూస్ దేవరకద్ర మక్తల్ నియోజకవర్గం ప్రజాప్రతినిధి బీ రవీంద్ర :** ఆత్మకూరు మండల కేంద్రంలోని పిడిఎస్.యు డివైఎఫ్ఐ ఏఐ వై ఎఫ్ విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పిడి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, డివై ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర, ఏఐ వైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ లు మాట్లాడుతూ ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా జిల్లా కేంద్రంలోని జిల్లా వ్యాప్తంగా మండలాల కేంద్రాలోని పుట్టగొడుగుల్లా వెలిశాయనీ తమ ఇష్టానుసారం ఫీజులు దండుకుంటూ అంగు ఆర్భాటాలు చూపించే విధంగా పాంప్లెట్లు పట్టుకొని గ్రామాలపై దండయాత్ర వల్లె అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగిస్తున్నారనీ కానీ ఉన్నత అధికారులు కార్పొరేటు ప్రైవేటు అనుమతులేని పాఠశాలలపై చర్యలు చేపట్టాలని అలాగే విద్యార్థుల ప్రాణాలతో చలగాటం ఆడుతున్న ఫిట్ నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని. ప్రభుత్వాన్ని కోరారు.వివిధ రకాలుగా టై,బెల్టు,బుక్స్ పేరుతో వసూలు చేస్తున్న జీరో దందాను నిలవరించాలని పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లల తల్లిదండ్రులను అధిక భారం నుండి బయటపడే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి అధ్వానంగా ఉన్నది బడిబాట కార్యక్రమం మొక్కుబడిగా కొనసాగుతున్నది తక్షణమే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించి విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కార్యక్రమాలను రూపొందించాలని కోరారు. విద్యార్థులు లేరనే సాకుతో మూసివేత కు గురవుతున్న పాఠశాలలకు లోతైన పరిశీలన చేసి మూసివేత గురికాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని



లేని యెడల ఉద్యమ కార్యాచరణకు సిద్ధం అవుతామన్నీ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు...

## కోరుట్ల మెడికల్ హెూల్ సేల్ అసోసియేషన్ అధ్యక్షునిగా కోటగిరి నరేష్ ఏకగ్రీవ ఎన్నిక

**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 06:**
జగిత్యాల జిల్లా కోరుట్ల మెడికల్ హెూల్ సేల్ అసోసియేషన్ అధ్యక్షునిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన కోటగిరి నరేష్ (శ్రీ వెంకటేశ్వర మెడికల్)ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు కోటగిరి నరేష్ మాట్లాడుతూ నాపైన నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ సంఘంలో ఎవరికి ఏ అవసరం వచ్చిన తాను ముందుండి వారి సమస్యలను పరిష్కరిస్తానని సభ్యులందరికీ హామీ ఇస్తున్నానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రవి, నాగరాజ్, కళ్యాణ్, దినేష్, సందీప్, వెంకటేష్, శ్రీధర్, రామకృష్ణ, వినోద్ పాల్గొని అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపారు



## శ్రీశ్రీశ్రీ జ్ఞాన సరస్వతి అమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవములో పాల్గొన్న మాజీ మంత్రి

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో :**
వనపర్తి మండలం రాజపేట గ్రామము శ్రీశ్రీశ్రీ రాజేశ్వరసహిత రాజేశ్వరస్వామి మరియు వీరాంజనేయ స్వామి దేవాలయములో 3రోజుల నుండి అత్యంతవైభవంగా శ్రీశ్రీశ్రీ జ్ఞానసర్వతి అమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవ కార్యక్రమము ఘనంగా జరుగుతుంది. ఉత్సవకమిటీ ఆహ్వానం మేరకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు ఆలయ మర్యాదలతో సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ... అత్యంత వైభవంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమామూలో మాణిక్యం, సుదర్శన్ రెడ్డి మాధవ్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సంపత్ కుమార్ రెడ్డి చిట్యాల రాము వెంకటేష్ నాయక్ అశోక్ తదితరులు ఉన్నారు.



## వనపర్తి పట్టణంలో పలు శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
వనపర్తి జిల్లా పద్మావతి గార్డెన్ లో వీపనగండ్లకి చెందిన నరసింహరెడ్డి వనపర్తి జిల్లా నమస్తే తెలంగాణ స్టాపర్ & మాజీ సర్పంచ్ కుమారుడు చందన్ కుమార్ రెడ్డి & శ్రీహరిత వివాహ రిసెప్షన్ కి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వనపర్తి, అర్ జి గార్డెన్స్, రాజానగరం రోడ్డు లో జరిగిన గోకారం కరుణ & గౌకారం నాగి శెట్టి ల ఆహ్వానం మేరకు వారి కుమారుడు హరీష్ & హిమ బిందుల వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ నాయకులు కట్ట శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కే మాణిక్యం, సింగిల్ విండో అధ్యక్షుడు రఘు వర్ధన్ రెడ్డి, పరంజ్యోతి, దేగ మహేశ్వర్ రెడ్డి, చిట్యాల రాము, టీఎన్, ఎల్లారెడ్డి, ఆంజనేయులు, మంద రాము, అనుపటి రాము తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనేతరుల ఆధీనంలో ఉన్న భూముల దరఖాస్తులను రెవెన్యూ సదస్సులో పరిశీలించాలి



**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో జూన్,06:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
చర్ల మండలం కుర్నపల్లి పంచాయతీ ఎర్రబోరులో పాయం సన్యాసి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్తు రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ దొర మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి గ్రామసభలు జరుగుతున్న సందర్భంగా 5వ షెడ్యూల్ ప్రాంతాలలో ఆదివాసి హక్కుల పరిరక్షణ చట్టాలను రెవెన్యూ అధికారులు పరిశీలించాలని అలాగే షెడ్యూల్ ఏరియాలలో ప్రభుత్వ భూములు మొత్తం అన్యాక్రాంతం అయ్యాయని అలాంటి భూముల గిరిజనేతరుల ఆధీనంలో ఉన్న భూముల దరఖాస్తులను అధికారులు పరిశీలించి ఏజెన్సీ చట్టపరిధిలో ముందుకు పోవాలని సూచించారు.గత ప్రభుత్వం బిఆర్ఎస్ షెడ్యూల్ ప్రాంతాలలో సాదాబైనమా పేరుతో పార్లమెంటు చట్టం మరియు 1/70 చట్ట ఉల్లంఘనకు పాల్పడి షెడ్యూల్ ఏరియా లలో 40 సంవత్సరాలుగా గిరిజ నేతరులకు కానీ పట్టాలు ఒక బిఆర్ఎస్ ప్రభుత్వం హయాం లోనే అయ్యాయని గుర్తు చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో మొత్తం ప్రభుత్వ భూములు వలస గిరిజనేతరుల ఆధీనంలో ఉన్నాయని ఆ భూముల దరఖాస్తులను భూభారతి దరఖాస్తులను గ్రామస్తులలో రెవిన్యూ అధికారులు చట్ట పరిధిలో పరిశీలించాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో సోడి చలపతి,పూనెం వరప్రసాద్,మడివి ఉంగ,సోయం చంద్ర, సోడి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఆదివారం మే మృగశిర కార్తె



– చేపల పులుసులో ఈ మసాలాలు వేస్తే గిన్నెలు ఖాళీ,
– మృగశిర కార్తె ప్రారంభం రోజున చేపలు, నల్ల కోడి తినడం సంప్రదాయం,
– ఘుమఘుమలాడే చేపల పులుసు ఈ పొడి వేసి చేసుకోవాలి,

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
చేపలు అత్యంత ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలలో ఒకటి. వీటిని ఒక్కో ప్రాంతంలో ఒక్కో వెరైటీ వంటకంగా వండుకుంటుంటారు. ఇక జూన్? నెల వచ్చిందంటే చేపలు తినడానికి ప్రజలు ఆసక్తి చూపుతుంటారు. ఎందుకంటే ఈ నెలలో మృగశిర కార్తె వస్తుంది. ప్రతి సంవత్సరం జూన్? 8వ తేదీన ఈ మృగశిర కార్తిని పండగలా జరుపుకుంటారు. ఈ రోజున చాలా పెద్ద మొత్తంలో చేప ప్రసాదం పంపిణీ చేస్తుంటారు. అలాగే ఎక్కువ శాతం చేపలతో వెరైటీ వంటకాలు ప్రిపేర్? చేస్తుంటారు. మరి మీరు కూడా మృగశిర కార్తె రోజు చేపల పులుసు చేయాలనుకుంటున్నారు. ఓసారి ఈ మసాలా పేస్ట్? వేసి చేయండి. టేస్ట్? అద్దిరిపోతుంది.
మృగశిర కార్తె ఈ సారి ఆదివారం వచ్చేసింది, అసలే మృగశిర కార్తె, ఆపై ఆదివారం ఇంకేముంది వంటగదిలో చేపల పులుసు, ఘుమఘుమ లాడాల్సిందే. మీరు కొర్రమీను, రవ్వ, బొచ్చె, శీలావతి ఇలా ఏ చేప తీసుకొచ్చినా సరే, పులుసు ఇలా పెట్టుకోండి టేస్ట్ అద్దిరిపోతుంది. పులుసు తయారు చేస్తుంటే వచ్చే వాసన ఎప్పుడెప్పుడు తినేద్దామా అన్నట్టుగా నోరు ఊరిస్తుంది. హోటల్ దోసె పిండిలో వంట సోడా వేయరు కానీ, కిటుకు అంతా అక్కడేన





**– కావాల్సిన పదార్థాలు,**
చేపలు 2 కిలోలు ఉప్పు రుచికి సరిపడినంత పసుపు అర టీస్పూన్లు కారం 2 టీస్పూన్లు, ధనియాలు 2 టేబుల్ స్పూన్లు, ఆవాలు 1 టీస్పూన్, స్జీలకర్ర 1 టీస్పూన్లు, మెంతులు 1 టీస్పూ, న్నూనె 5 టేబుల్ స్పూన్లు, ఆవాలు 1 టీస్పూన్ల జిలకర్ర – 1 టీస్పూన్ల మెంతులు 1/4 టీస్పూన్ లు, ఉల్లిపాయ 3 వెల్లుల్లి రెబ్బ, 10 పచ్చి మిరపకాయలు, 6 కరివేపాకు, 2 రెమ్మలు, 1.5 టీ స్పూన్ల పసుపు 1 టీస్పూన్ల, కారం – 3 టీస్పూన్ల, టమాటోలు, 2 చింతపండు రసం, 2 కప్పులునీళ్ళు, 2 కప్పులుపచ్చి మామిడి.

**–తయారు చేసే విధానం,**
చేప ముక్కలు పెద్దగా కట్ చేయించుకోవాలి, గిన్నెలోకి తీసుని నిమ్మరసం పిండుకుని శుభ్రం చేసుకోవాలి. ఇపుడు 2 టీ స్పూన్ల ఉప్పు, 1 టీ స్పూన్ పసుపు, 2 టీ స్పూన్ల కారం వేసుకుని చేప ముక్కలకు బాగా కలుపుకోవాలి. ఇలా కలుపుకున్న ముక్కలను 30 నిమిషాలు పక్కన పెట్టుకోవాలి. మసాలా పొడి తయారీ కోసం ప్యాన్ వేడి చేసి ధనియాలు, ఆవాలు, జీలకర్ర, మెంతులు వేసుకుని గోల్డెన్ కలర్ వచ్చే వరకు రోస్ట్ చేసుకోవాలి. ఈ పొడి చేసి పెట్టుకుంటే చేపల పులుసు ఫ్లేవర్ అద్దిరిపోతుంది. ఇవి ఒక ప్లేట్ లోకి తీసుకుని అర బెట్టుకోవాలి. మిక్సీ జార్?లోకి తీసుకుని పొడి చేసుకుని పక్కన పెట్టుకోవాలి. ఇపుడు మట్టి పాత్ర లేదా మరో కడాయి తీసుకుని 5 టేబుల్ స్పూన్ల నూనె వేసుకోవాలి. ఆవాలు, జీలకర్ర, మెంతులు వేసుకుని లైట్?గా రోస్ట్ చేసుకోవాలి. ఆవాలు చిటపటలాడుతున్నపుడు సన్నగా తరిగిన ఉల్లిపాయలు వేసుకోవాలి. ఆ తర్వాత 10 వెల్లుల్లి, 6 పచ్చి మిర్చి సన్నగా కట్ చేసి వేసుకుని ఉల్లిపాయలను బాగా వేయించాలి.
2 నిమిషాల తర్వాత 2 రెమ్మల కరివేపాకు వేసుకోవాలి. ఆపై ఉప్పు, కారం, పసుపు వేసుకుని బాగా కలుపుకుని టమోటా ప్యూరీ వేసుకుని పచ్చి వాసన పోయేవరకు 5నిమిషాలు ఉడికించుకోవాలి. ఇపుడు చింతపండు రసం పోసుకుని, పులుసులోకి సరిపడా నీళ్లు పోసుకోవాలి. ఈ పులుసు మరుగుతున్నపుడు మ్యారినేట్ చేసుకున్న చేప ముక్కలు వేసుకోవాలి. ఆ తర్వాత గరిటె పెట్టకుండా మొత్తం కడాయిని క్లాత్?తో పట్టుకుని కలుపుకోవాలి. మూత పెట్టుకుని మీడియం ఫ్లేమ్?లో 10 నిమిషాలు ఉడికించుకుంటే చాలు. వాసన ఇల్లంతా కమ్మేస్తుంది. ఇపుడు ముందుగా రెడీ చేసుకున్న మసాలా వేసుకుని కలుపుకోవాలి. తర్వాత పచ్చి మామిడి కాయ ముక్కలు వేసుకుని మరో సారి కలుపుకొని 10 నిమిషాలు ఉడికించుకుంటే చాలు, చేపల పులుసు రెడీగా ఉంటుంది. కొత్తిమీర వేసుకుని దించుకుని వేడి వేడి అన్నంలో తింటుంటే చేపల కూర మజా వేరే ఉంటుంది.

1. చేపలు అత్యంత ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు.

మూడవత్ కిషన్ నాయక్ జై భారత్ వాకింగ్ క్లబ్ అధ్యక్షులు కొత్తకోట వనపర్తి జిల్లా

చేపలు అత్యంత ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలలో ఒకటి. వీటిని ఒక్కో ప్రాంతంలో ఒక్కో వెరైటీ వంటకంగా వండుకుంటుంటారు. ఇక జూన్? నెల వచ్చిందంటే చేపలు తినడానికి ప్రజలు ఆసక్తి చూపుతుంటారు. ఎందుకంటే ఈ నెలలో మృగశిర కార్తె వస్తుంది. ప్రతి సంవత్సరం జూన్? 8వ తేదీన ఈ మృగశిర కార్తిని పండగలా జరుపుకుంటారు. ఈ రోజున చాలా పెద్ద మొత్తంలో చేప ప్రసాదం పంపిణీ చేస్తుంటారు. అలాగే ఎక్కువ శాతం చేపలతో వెరైటీ వంటకాలు ప్రిపేర్? చేస్తుంటారు. మరి మీరు కూడా మృగశిర కార్తె రోజు చేపల పులుసు చేయాలనుకుంటున్నారు. ఓసారి ఈ మసాలా పేస్ట్? వేసి చేయండి. టేస్ట్? అద్దిరిపోతుంది.





2. జూన్? నెల వచ్చిందంటే చేపలు తినడానికి ప్రజలు ఆసక్తి చూపుతారు.

జేయం. మిస్సేక్ జై భారత్ వాకింగ్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొత్తకోట వనపర్తి జిల్లా.

జూన్? నెల వచ్చిందంటే చేపలు తినడానికి ప్రజలు ఆసక్తి చూపుతుంటారు. ఎందుకంటే ఈ నెలలో మృగశిర కార్తె వస్తుంది. ప్రతి సంవత్సరం జూన్? 8వ తేదీన ఈ మృగశిర కార్తిని పండగలా జరుపుకుంటారు. ఈ రోజున చాలా పెద్ద మొత్తంలో చేప ప్రసాదం పంపిణీ చేస్తుంటారు. అలాగే ఎక్కువ శాతం చేపలతో వెరైటీ వంటకాలు ప్రిపేర్? చేస్తుంటారు. మరి మీరు కూడా మృగశిర కార్తె రోజు చేపల పులుసు చేయాలనుకుంటున్నారు. ఓసారి ఈ మసాలా పేస్ట్? వేసి చేయండి. టేస్ట్? అద్దిరిపోతుంది.
మృగశిర కార్తె ఈ సారి ఆదివారం వచ్చేసింది. అసలే మృగశిర కార్తె, ఆపై ఆదివారం ఇంకేముంది వంటగదిలో చేపలపులుసు, ఘుమఘుమ లాడాల్సిందే. మీరు కొర్రమీను, రవ్వ, బొచ్చె, శీలావతి ఇలా ఏ చేప తీసుకొచ్చినా సరే, పులుసు ఇలా పెట్టుకోండి టేస్ట్ అద్దిరిపోతుంది. పులుసు తయారు చేస్తుంటే వచ్చే వాసన ఎప్పుడెప్పుడు తినేద్దామా అన్నట్టుగా నోరు ఊరిస్తుంది.

# ఆదివాసి జేఏసి నిరాహార దీక్షకు మద్దతుగా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం

**పొలిటికల్ పవర్ అల్లూరి సీతారామరాజు జిల్లా జూన్,06:**
అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఎ ఎదుట ఆదివాసి జేఏసీ తలపెట్టిన 24 వ రోజు రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలియజేసిన అల్లూరి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ బృందం మరియు 5000 రూపాయలు జేఏసీ ఉద్యమానికి ఆర్థిక సహాయం అందించారు.రాజవొమ్మంగి ఎంపీపీ జి.వెంకటలక్ష్మి మరియు వారి బృందం దీక్ష శిబిరం లో హాజరై మద్దతు తెలియజేశారు.షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియమాకుల చట్టం కొరకు గత 24 రోజులుగా ఆదివాసి జేఏసీ తలపెట్టిన రిలే నిరాహార దీక్షలకు ఆదివాసి ప్రాంతాల్లో ఉన్నటువంటి ఉపాధ్యాయులు, నిరుద్యోగులు దీక్ష శిబిరంలో హాజరై పూర్తి మద్దతును తెలియజేస్తున్నారు. అలాగే శుక్రవారం 24వ రోజు దీక్షకు హాజరైన అల్లూరి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం బృందం అంత హాజరయ్యి పూర్తి మద్దతును తెలియజేసారు.వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అసోసియేషన్ నాయకులు చెట్టి లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రస్తుత,భవిష్యత్ తరాల వారికి మరో గుండెకాయలంటి ఈ చట్టాన్ని, సాధించుకోవడం కోసం పల్లె, పల్లెల నుంచి, ఆదివాసి నిరుద్యోగులు తల్లిదండ్రులు సైతం తరలి వచ్చి మద్దతును తెలియజేసి ప్రభుత్వ ప్రకటన వచ్చేంత వరకు అలుపెరగని పోరాటం చేయాలని చూపించారు.అలాగే పిడి సోమెలి సింహాచలం మాట్లాడుతూ జివో నెంబర్ 3 పోతే అలాంటి మరొక గుండెకాయ లాంటి ఈ చట్టం ను సాధించుకు తీరాలని తెలియజేశారు.
రాజవొమ్మంగి ఎంపీపీ జి.వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతంలో శాశ్వత కాల షెడ్యూల్ ప్రాంత ఉద్యోగి నియామకాలం చట్టం చేయమని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ దీక్షలు నిర్వహిస్తున్నటువంటి జేఏసీకి మా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు, అంతేకాకుండా ప్రతి ఒక్క ఆదివాసి నిరుద్యోగులు అందరు కూడా ఆదివాసి హక్కుల, చట్టాలు కాపాడుటకై అలుపెరగని ఉద్యమ పోరాటాలు చేయాలని సూచించారు. ప్రతి ఐటిడిఎ ముందు నిర్వహిస్తున్న దీక్షలకు మా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు 24 వ రోజు రిలే నిరహార దీక్షలకు విచ్చేసి మద్దతును తెలియజేసిన ప్రతి ఒక్క వ్యాయామఉపాధ్యాయులకు జేఏసీ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు.





# "లలిత కంగన్ హాల్" ను ఆదరించండి

**- స్కూల్ బ్యాగ్స్,హ్యాండ్ బ్యాగ్స్,లగేజ్ బ్యాగ్స్,మంచి నాణ్యత కలిగి ఉంటాయ**
**- డబ్బులు ముఖ్యం కాదు నాణ్యత ముఖ్యం అంటున్న యజమాని**



**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో జూన్,06:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రంలో సూపర్ బజార్ సెంటర్ నందు లలిత కంగన్ హల్ నందు అన్ని రకముల స్కూల్ బ్యాగ్స్ చిన్న పిల్లల దగ్గర నుండి బిటెక్ చేసే పిల్లల వరకు అన్ని రకాల బ్యాగ్స్ మంచి నాణ్యత కలిగిన బ్యాగ్స్ మా షాప్ నందు లభించును అదే విధంగా మహిళల హ్యాండ్ బ్యాగ్స్,లగేజ్ బ్యాగ్స్ కస్టమర్లకు అనుకూలమైన ధరలకు నాణ్యత తో కూడిన అత్యూన్యూయత కలిగిన రాయల్టీ,క్రియేషన్,స్కై,హాట్ షాట్,నివ్య,ఇలా అనేకమైన బ్రాండెడ్ బ్యాగ్స్ లభించును,అదేవిధంగా చిన్న పిల్లల దగ్గర నుండి పెద్ద వారివరకు బెల్టులు,పర్సులు లభించును స్కూల్స్,కాలేజీలు ప్రారంభం అవుతున్న వేల విద్యార్థులు మా షాపు ను ఆదరించాలని మీకు నచ్చిన అనుకున్న ధరలకు బ్యాగ్స్ లభించును మాకు డబ్బులు ముఖ్యం కాదు కస్టమర్ దగ్గర మంచి నాణ్యత కలిగినా బ్యాగ్స్ ఇవ్వడం ముఖ్యం అంటున్న యజమాని




# రైతులకు సబ్సిడీపై ఎరువులు విత్తనాలు వెంటనే అందించాలి

**- ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము**

**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో జూన్,06:**
దమ్మపేట:రైతాంగానికి అవసరమైన అన్ని రకాల విత్తనాలు ఎరువులు పురుగుమందులు సబ్సిడీపై ప్రభుత్వం వెంటనే అందించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము డిమాండ్ చేశారు.ఈ సంవత్సరం ఖరీఫ్ చేసిన ప్రారంభమైన దశలో ముందుగానే ఋతుపవనాలు రాష్ట్రాన్ని తాకాయని ముందుగా వర్షాలు కురుస్తున్నాయని రాష్ట్రంలో రైతాంగమంతా ఎంతో ఆశతో 2025-26 కు గాను వ్యవసాయ పనులు ప్రారంభించారు.గత సంవత్సరం అతివృష్టి అనావృష్టితో రైతాంగం పండించిన పంటలు దెబ్బతిని పండిన పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లేక రైతులు పూర్తిగా నష్టపోయిన్నారని అన్నారు.ఈ సంవత్సరం రైతాంగమంతా ఎంతో ఆశతో వ్యవసాయ పనులు ప్రారంభించిన రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులు ప్రభుత్వం అందుబాటులోకి తీసుక రాక పోవడం వల్ల రైతులు ఎంతో నిరాశతో ప్రైవేట్ వ్యాపారస్తుల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి గతంలోగనే కల్తీ విత్తనాలతో నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు.ప్రభుత్వంలోని మంత్రులు అధికారులు ఇప్పటికే రైతులకు అవసరమైన విత్తనాలను తీసుకొచ్చామని చెబుతున్న మాటలకే పరిమితమైనవి తప్ప ఆచరణలో అంతా శూన్యంగానే మిగిలిపోయిందని విమర్శించారు రైతులు పండించిన




పంటలకు కల్తీ విత్తనాలు ఎరువులతో నష్టపోవడంతో పాటు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల రైతులు పూర్తిగా వ్యవసాయంలో నష్టపోయి ఆత్మహత్య చేసుకునే స్థితికి నెట్టబడుతున్నారని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 14 రకాల పంటలకు మద్దతు ధరలు ప్రకటించి చేతులు దులిపేసుకున్నదని కనీసం వివిధ రాష్ట్రాల నుండి పంపించిన ప్రతిపాదనలను కూడా పరిగణలోకి తీసుకోకుండా నామమాత్రపు రేట్లు ప్రకటించిదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే రైతుపండించిన పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం గ్యారెంటీ చట్టం చేసి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం తహసీల్దార్ వద్ద ధర్నా నిర్వహించి డిమాండ్ తో కూడిన మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు తోడేం దుర్గమ్మ,ఏఐయుకెఎస్ పాల్వంచ డివిజన్ అధ్యక్షులు పండురి వీరబాబు,మండల అధ్యక్షులు కుంజా కాంతారావు, కుంజా పాపారావు, తాటి సత్యం,ఇంటికి రాజులు,సున్నం వీరస్వామి,ఊకే అప్పారావు,సోయం లక్ష్మయ్య,గంగాధర నాగమణి, జుంజునూరి ముక్తేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# శాంతి భద్రతల విషయంలో పటిష్ట చర్యలు తీసుకోవాలి



**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,07:**
నూతనంగా కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఏస్పీ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పాటిల్ కాంతి లాల్ సుభాష్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఆసిఫాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ ఆసిఫాబాద్ నియోజక వర్గ ఇన్చార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ శు క్రవారం కొత్తగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఏస్పీ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పాటిల్ కాంతి లాల్ సుభాష్ నూతన ఏస్పీ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరుణంలో శు క్రవారం రోజున ఆసిఫాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ ఏస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించారు ఈ ఇదే సందర్భంలో శ్యామ్ నాయక్ ఏస్పీ నీ కోరుతూ జిల్లాలో శాంతి భద్రతల విషయంలో పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రజలతో మమేకమై వెనుక బడిన ఆదివాసీ గిరిజన ప్రజలను సమన్వయం చేసుకుంటూ వారిలో ఉన్న ముడవ నమ్మకాల నుంచి బయటికి తీసి టెక్నాలజీ తో పరుగులు పెడుతున్న సమాజానికి ఆదివాసీ గిరిజన ప్రజలను పరిచయం చేయాలని కోరారు అలాగే యువత ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బ తీసే గంజాయి మత్తు పదార్థాల అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిజాం బీసీ.సంఘం నాయకులు జక్కన్న బాలు వెంకటేష్ పాల్గొన్నారు..

# జోడేఘాట్ లోని ఆదివాసి గిరిజన నాయకుడు కొమరం భీమ్ విగ్రహాన్ని సందర్శించి పూలమాల వేసి,నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ ఐపీఎస్





**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,07:** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన పాటిల్ కాంతిలాల్ సుభాష్ ఐపీఎస్ శుక్రవారం రోజున జోడేఘాట్ లోని ఆదివాసి నాయకుడు కొమరం భీమ్ విగ్రహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ముందుగా ఎస్పీ పాటిల్ కాంతిలాల్,ఎఎస్పీ చిత్తరంజన్ లను ఆదివాసీ పెద్దలు పూల మొక్కలు అందించి,తలపాగా చుట్టి ఘన స్వాగతం పలికారు. ఆదివాసి నాయకులు కొమరం భీమ్ విగ్రహాన్ని సందర్శించి పూలమాల వేసి,నివాళి అర్పించారు. ఆతర్వాత కొమురం భీమ్ మ్యూజియాన్ని సందర్శించి,గిరిజన ఆచార సంప్రదాయాలను అడిగి తెలుసుకున్నారు. అత్యంత మారుమూల గిరిజన ప్రజలకు కూడా పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సహాయం అందిస్తామని అక్కడి పటేల్స్ తో అన్నారు.అనంతరం ఆదివాసీ పెద్దలు ఎస్పీ ని సన్మానించారు.ఈ కార్యక్రమం లో ఆసిఫాబాద్ ఏఎస్పి చిత్తరంజన్ ఐపిఎస్, వాంకిడి సీఐ సత్యనారాయణ,టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్,కేరమేరి ఎస్.ఐ మధుకర్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్య - కేసు నమోదు

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,07:**
ఆసిఫాబాద్ మండలంలోని జన్కపూర్ కు చెందిన వ్యక్తి ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య. స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ అనగా 06.06.2025, ఉదయం సుమారు 07:30 గంటల సమయంలో ఆసిఫాబాద్ మండలం జన్కపూర్ గ్రామానికి చెందిన జునారి పెంటయ్య తి.రాజయ్య (వయస్సు 52 సంవత్సరాలు,వృత్తి: కారు డ్రైవర్) అనే వ్యక్తి అతిగా మద్యం సేవించి, మద్యం మత్తులో ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ ఘటనపై మృతుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది.

# గుడ్ న్యూస్.. ఆ ప్రభుత్వ ఉద్యోగాల దరఖాస్తులకు కొత్త యాప్

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,07:**
తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ అభ్యర్థులకు గుడ్ న్యూస్ వచ్చింది. స్టాఫ్ సెలక్షన్ కమిషన్(ఎస్ఎస్సి ) నిర్వహించే ఉద్యోగ పరీక్షలకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి సులభమైన మార్గాన్ని ఎస్ఎస్‌సీ బోర్డు తీసుకొచ్చింది.ఈ క్రమంలో ఎస్ఎస్సి నిర్వహించే పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులు ఇక పై తమ మొబైల్‌లోనే సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చు. దీని కోసం సరికొత్త యాప్‌ను బోర్డు అందుబాటులోకి తీసుకొచ్చింది.బోర్డు నిర్వహించే అన్ని పరీక్షలకు అప్‌గ్రేడ్ చేసిన మై ఎస్ఎస్సి ('%ఎమాాజ%') యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఎస్ఎస్సి చైర్మన్ ఎస్.గోపాలకృష్ణన్ స్పష్టం చేశారు. ఇక నుంచి ఇంటర్నెట్ సెంటర్స్, ఏజెంట్స్‌ను ఆశ్రయించాల్సిన అవసరం ఉండదన్నారు. యాప్‌లోనే ఆధార్, ఫేస్‌అథెంటికేషన్ పూర్తి వివరాలు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దీంతో అభ్యర్థులు ఇంటర్నెట్ సెంటర్ల వద్ద గంటల తరబడి వేచి చూడాల్సిన అవసరం ఉండదు. సమయం కూడా ఆదా అవుతుంది.

# దమ్మపేట మండల తెలుగు రైతు అధ్యక్షుడిగా గడ్డిపాటి సత్యం

### - అన్న ఎన్టీఆర్ బాటలోనే రైతుల అభివృద్ధికి తోడ్పడుతా...

**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో జూన్,06:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం తెలుగు రైతు అధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యనారాయణ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఓ ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ ఆనాడు మహానుభావుడు అన్న నందమూరి తారకరామారావు స్ఫూర్తితోనే తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నానని తెలుగు రైతు మండల అధ్యక్షుడిగా ఆయిల్ ఫామ్ రైతుల కోసం కృషి చేస్తానని ఆనాడు అన్న ఎన్టీఆర్ నాటిన ఆయిల్ ఫామ్ మొక్క మహావృక్షమై ఎన్ని తుఫాన్ లు వచ్చినా ఎంతమంది నరికినా మళ్ళీ మళ్ళీ లేచి నిలబడి తెలుగువారి ఇంట సిరుల వర్షం కురిపిస్తున్న ఆయిల్ ఫామ్ తెలుగువారి ఇళ్లలో వంటలకు రుచి చూపిస్తూ ఈరోజు రైతులు తలెత్తుకు తిరిగే విధంగా తెలుగు రాష్ట్రాల రైతులు నిలబడ్డారంటే ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తుండటం వలన నాడు అన్న నందమూరి తారక రామారావు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం పెదవేగి మండలం సీతాపురం గ్రామంలో ఉండవల్లి ఇంద్రా రావు అనే రైతు పొలంలో మొట్టమొదటి ఆయిల్ ఫామ్ మొక్క ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా అన్న నందమూరి తారకరామారావు నాటిన మొక్క మహా వృక్షమై దినదనాభివృద్ధి చెందుతుంది రైతులకు లాభాలు అందిస్తున్న ఆయిల్ ఫామ్ పంటను నేడు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయిల్ ఫామ్ పంటపై ప్రత్యేక దృష్టి సారించి రైతులకు పట్టాదారు పాసుబుక్కు లేకపోయినా సాదా కాయతాల మీద మొక్కలు మరియు డ్రిప్పు పరికరాలు ఎరువులు సబ్సిడీ పై అందే విధంగా కృషి చేస్తున్నారని ఆయన బాటలోనే రైతులందరికీ అందుబాటులో ఉండి తెలుగు రైతు



అధ్యక్షుడు నా ప్రయాణాన్ని సాధిస్తానని ఆయన తెలియజేశారు.

# మృతుని కుటుంబానికి మేఘన్న ఆర్థిక భరోసా



**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం పామిరెడ్డి పల్లి గ్రామంలో కావలి చెన్నమ్మ భర్త రాములు అనారోగ్య కారణాలతో మరణించడం జరిగింది ఇట్టి విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మన ప్రియతమ నాయకులు వనపర్తి శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.... వారి అంత్యక్రియల కొరకు ఆర్థిక సహాయం 5000/- వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిక్కన్న, భీమ్ రెడ్డి మధిర శ్రీశైలం చందు కొంకలి నరసింహ కావలి కృష్ణ షౌకత్ శేకర్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ కేసులు నమోదు అయిన ప్రాంతాల్లో దోమల నివారణకు ఇప్పటి నుంచే పకడ్బందీగా కార్యాచరణ చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
గత సంవత్సరం డెంగ్యూ కేసులు నమోదు అయిన ప్రాంతాల్లో దోమల నివారణకు ఇప్పటి నుంచే పకడ్బందీగా కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.డ్రై డే ఫ్రై డే లో భాగంగా శుక్రవారం కొత్తకోట మున్సిపాలిటీలోని 4వ వార్డు, 11వ వార్డు, మదనపూర్ మండలోని దంతనూరు గ్రామంలో కలెక్టర్ సందర్శించారు. డ్రై డే పాటిస్తున్న విధానాలను, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పిస్తున్న తీరును పరిశీలించారు.
గత సంవత్సరం ఎక్కడైతే డెంగ్యూ, చికన్ గునియా కేసులు నమోదు అయ్యాయో ఆ ప్రాంతంలో తిరిగి దోమలు ప్రబలి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. ఇలాంటి ప్రాంతాల్లో ఇప్పటి నుంచే పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సి ఉంటుందన్నారు.
ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి ఇంటి పరిసరాల్లో, ఇంటి పై కప్పు పై ఎక్కడ నిలువ నీరు ఆగకుండా నీరు పారవేయాలనే విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలన్నారు. పాత టైర్లు, పాత బకెట్లు, సీసా మూతలు, మూతల్లేని ట్యాంకుల్లో నిలువ నీరు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎవరికైనా జ్వరం లక్షణాలు ఉంటే వెంటనే వైద్య పరీక్షల్లు చేయించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. క్రమం తప్పకుండా ఫీవర్ సర్వే చేయాలని ఆశా కార్యకర్తలను ఆదేశించారు. డెంగ్యూ , చికెన్ గునియా కేసులు నమోదు కాకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వనపర్తి జిల్లాలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులను, భూ భారతి రెవెన్యూ సదస్సులను



ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రజలను సూచించారు. శుక్రవారం మదనాపురం మండలంలోని దంతనూరు గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా రెవెన్యూ అధికారులు మీ గ్రామానికి వచ్చారని, ఉదయం నుండి సాయంత్రం వరకు ఒకే గ్రామంలో ఉంటారు కాబట్టి ప్రజలు తమ భూ సమస్యలు ఏమున్నా నిర్ణిత ప్రొఫార్మలో పూరించి అధికారులకు ఇవ్వాలని సూచించారు. అధికారులు దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. పెండింగ్ మ్యుటేషన్, సక్సెషన్, సాదాబైనామా వంటి సమస్యలకు నోటీసులు జారి చేసి పంచనామ అనంతరం పరిష్కరిస్తారని తెలిపారు. భూ సమస్యల పై దరఖాస్తు నింపడానికి ఇబ్బంది ఉన్న వారికి సహాయం చేసేందుకు జూనియర్ అసిస్టెంట్ లను పెట్టడం జరిగిందని, వారి సహకారం పొందాలని సూచించారు. భూ సమస్యలకు సంబంధించిన సమస్యలు



భూ భారతి రెవెన్యూ సదస్సులలో పరిష్కరించుకోవాలని గ్రామ ప్రజలను సూచించారు. అనంతరం చౌక ధర దుకాణాల్లో రికార్డులు సరిగ్గా నిర్వహించాలని, ప్రతి చౌక ధర దుకాణంలో బియ్యం నిల్వలు, లబ్ధిదారులకు ఇచ్చిన బియ్యం తదితర రికార్డులు సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ నిర్వాహకులను ఆదేశించారు. మదనపూర్ మండలంలోని దంతనూరు గ్రామంలోని చౌక ధర దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బియ్యం తీసుకుంటున్న లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు. బియ్యం బాగుందా, ఇదే బియ్యం తింటున్నారా అనే వివరాలు అడుగగా బియ్యం బాగుందని, ఇదే బియ్యం తింటున్నామనీ కలెక్టర్ కు వివరించారు.
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా. పరిమళ, కొత్తకోట మున్సిపల్ కమిషనర్ సైదయ్య, తహసిల్దార్ అబ్రహం లింకన్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# పోలీసుల విధులు సవాళ్లతో కూడుకున్నవి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

### - ఉద్యోగవిరమణ పొందిన హెూంగార్డు లక్ష్మణ్ రావు
### - సుదీర్ఘకాలం సేవలు అందించడం అభినందనీయం.




**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** పోలీసుల వీధినిర్వహన సవాళ్లతో కూడుకున్నవని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. వనపర్తి జిల్లా చిన్నంబావి పోలీస్ స్టేషన్ నందు హెూంగార్డుగా పని చేస్తున్న లక్ష్మణ్ రావు శుక్రవారం రోజు హెూంగార్డు విధులు నుండి ఉద్యోగవిరమణ పొందినారు. ఈ సందర్భంగా హెూంగార్డు ను వారి కుటుంబ సభ్యుల, స్నేహితుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. లక్ష్మణ్ రావు వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ పోలీసు డిపార్ట్మెంట్ నందు 20 సం.రాలపాటు సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్పవిషయమని, అభినందనీయం అని వారి సేవలను కొనియాడారు. ఈ ఉద్యోవిరమణ అనంతరము వారి కుటుంబ సభ్యుల అందరితో సుఖ సంతోషలతో గడపాలని అని, ప్రజా సేవలో పాల్గొనాలని కోరుకుంటున్నాము అని తెలిపినారు. ఎల్లప్పుడూ పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం కృషి చేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు, పదవి విరమణ చేసిన లక్ష్మణ్ రావు కుటుంబం సభ్యులు నాగలక్ష్మి, రవితేజ, అఖిల దివ్య, అరునిమ సుజీవన్ రావు, రఘు హర్ష గోపాల్ తదితరులు పాల్గొన్ని సన్మానం చేశారు.

# ఎల్.ఎల్.బి ప్రవేశ పరీక్ష రాసిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

### - ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను న్యాయపరంగా సహాయం చేయడమే నా లక్ష్యం...

**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో జూన్,06:** ప్రజలకు న్యాయం అందించాలన్న లక్ష్యంతో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఎల్.ఎల్.బి లాయర్ ప్రవేశ పరీక్ష రాశారు.న్యాయ విద్య ద్వారా మరింత అవగాహన పెంచుకుని ప్రజలకు మంచి చేయాలన్న మంచి ఆలోచనతో ఆయన ముందుకు వెళ్తుండటం యువతకు ప్రేరణగా నిలుస్తుంది ప్రజా ప్రతినిధిగా ఉన్నత విలువలతో మార్గదర్శకుడిగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నిలుస్తున్నారు.న్యాయ రంగంపై ఉన్న ఆసక్తితో శుక్రవారం హైదరాబాద్ లో ఓ కళాశాలలో ఎల్.ఎల్.బి ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు.ప్రజలకు న్యాయం అందించాలన్న ధ్యేయంతో ఆయన ఈ పరీక్ష రాశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయ విద్య నాకు చిన్ననాటి నుంచీ ఇష్టం అన్నారు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు న్యాయపరంగా సహాయం చేయాలన్న ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకున్నానన్నారు. ఎమ్మెల్యేగా ప్రజల అభివృద్ధికికోసం పని చేయడమే కాకుండా న్యాయ రంగంలోకి ప్రవేశించి మరింత సేవ చేయాలన్న అభిలాషతో ఈ పరీక్ష రాసినట్టు



తెలిపారు.సాధారణ ప్రజలకు అండగా నిలబడటమే నా బాధ్యత అని స్పష్టం చేశారు..